# అల్లాహ్‌తో సమానుడు ఎవడూ లేడు




రచన

**డాక్టర్ ముహమ్మద్ అల్ ఉమరి అబూ అబ్దుల్లాహ్**

M.A. M.phil(Hadith) Imam Md.Islamic-u-sity- Riyadh (KSA)

P.hd. Jamia Milliyah Islamia, New Delhi (India)



*Publisher*

**THE SOCIETY FOR THE KNOWLEDGE & CULTURAL STUDIES FOR IMAM IBN-E-HAJAR**

(Regd. No. 1632 of 2003)

Post Box : 57, At & P.O: Banjara Hills

Hyderabad - 500 034 India

# مرکز کی علمی و دینی خدمات

مذہب وملت، جماعت ومسلک کی تقیید کے بغیر درج ذیل خدمات کا انشاءاللہ عزم ہے:

۱۔ قرآن اور حدیث پر مشتمل اسلامی کتابوں کا مختلف زبانوں میں تصنیف وترجمہ۔

۲۔ مسائل کی تحقیق، حق کی تلاش، بحث وتفتیش۔

۳۔ تدریس کتاب اللہ تعالیٰ وسنت رسول اللہ ﷺ اور ان کے متعلقات بالخصوص علم المصطلح والاسناد

۴۔ خالص اسلامی تعلیمات کو عام کرنا، اور دینی کتابوں کی نشرو اشاعت، دینی مشورے اور فتاویٰ اسلامیہ کی خدمات فراہم کرنا۔

۵۔ علم مصطلح، ودراسۃ أسانید، تخریج أحادیث، قواعد جرح وتعدیل میں مختصر ومطول مدتی دورے فارغین وطلباء کو تحقیق وتألیف، ترجمہ وتفتیش کی مشق وتربیت وغیرہ خدمات سے نوازنا۔

۶۔ مختلف موضوعات پر سمینار (ندوات، محاضرات) رفاہ عامہ، خدمات انسانیہ پر مشتمل پروگراموں کا قیام۔

۷۔ حفظ وفہم کتاب وسنت ودیگر اسلامی علوم وثقافت پر مبنی مقابلوں کا انعقاد۔

۸۔ ان کے علاوہ نفع بخش علمی سرگرمیوں اور سماجی خدمات میں شرکت وپیش رفت، مرکز کے عزائم صادقہ ہیں، اللہ رب العزت توفیق حسن سے نوازے، آمین۔


پلاٹ ۵۸, ۶۵، شاہ آباد روڈ، رالہ گوڈا، شمس آباد

فون: 9849313744

E-mail : ibnehajar@yahoo.com


# అల్లాహ్‌తో సమానుడు ఎవ్వడూ లేడు


రచన

డాక్టర్ ముహమ్మద్ అల్ ఉమరి అబూ అబ్దుల్లాహ్

M.A., M.Phil (Hadith) Imam Md. Islamic U-sity, Riyadh (KSA)
P.hd., Jamia Milliyah Islamia, New Delhi (India)



*Publisher*

**THE SOCIETY FOR THE KNOWLEDGE & CULTURAL STUDIES FOR IMAM IBN-E-HAJAR**

(Regd.No. 1632 of 2003)

Plot No.58 - 65, Rallaguda, Road Shamshabad,
Post Box : 57, At & P.O : Banjara Hills
**Hyderabad - 500 034 India**

# Allah tho Samanudu Evvadu Ledu (Telugu)

**(Nothing is Equal to Allah (Creator, Caretaker)**

**Writer : Dr. Muhammad Al Oomari Abu Abdullah**
M.A., M.Phil (Hadith) Imam Md. Islamic U-sity, Riyadh (KSA)
P.hd., Jamia Milliyah Islamia, New Delhi (India)

***All Rights Reserved with Publishers***

**First Edition : March 2011**

**Copies : 2000**

**Price : Rs. 15/-**

**Published by** : THE SOCIETY FOR THE KNOWLEDGE & CULTURAL STUDIES FOR IMAM IBN-E-HAJAR
Plot No.58 - 65, Rallaguda, Road Shamshabad,
Post Box : 57, At & P.O : Banjara Hills
Hyderabad - 500 034 India
Phone No.9849313744

**Printed at** : Saleem Graphics, Hyderabad.



بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

# మనవి

అయ్యలారా, అమ్మలారా, పాఠకులారా, సహోదరులారా, సహోదరి మణులారా, మీ అందరికీ నా మనఃపూర్వక అభినందనలు.

ఇహలోకాన్ని, పరలోకాన్ని వివరించు కొన్ని సత్యాలను మీ ముందుంచాలని ఈ చిట్టి కానుకను మీకందిస్తున్నందుకు, మిక్కిలి సంతోషాన్ని పొందుతున్నాను. ఈ లోకానికి ఒక సృష్టికర్త కలడు. మానవులను సృష్టించి, వారికి అనుకూలమైన జీవితాన్ని అందించి, ఆలన, పాలన చేకూర్చువాడు ఆయనే. మనకు నిజధర్మంలో ఉంచటానికి బుద్ధిబలాన్ని ప్రసాదించి ఆకాశ గ్రంథాలను, ప్రవక్తలను అవతరింపజేశాడు. ఆయన విధేయత పాటించడం, ఆయన చేయమన్నదాన్ని చేయడం, వద్దన్నది వదులుకోవడం మానవ ధర్మం. దీన్ని నెరవేర్చినవాడే సౌభాగ్యవంతుడు, అలాంటివాడే సదా సుఖసంతోషాలతో ఉంటాడు. పుట్టించి, పాలించి, నిత్యం కాపాడే వాడు చూపిన బాటలో నడుచుకోవడమే సంతృప్తినిస్తుంది. అలాగాకుండా ఆ సృష్టికర్తను ధిక్కరించి, తోటి మానవులు చూపిన నానా రకాలైన బాటలు, మాటల ప్రకారం నడచుకున్నవారు పెడదారిన పడి ఇహపర లోకాలలో ఘోర నష్టాన్ని కొనితెచ్చుకున్నవారవుతారు. కాబట్టి మానవుడు మేల్కోవాలి. దీపం ఉండగనే ఇల్లు చక్కబెట్టుకోవాలన్నట్లు, బొందిలో ప్రాణం ఉన్నప్పుడే మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ద్వారా అల్లాహ్ మనకు తెలిపిన నిజ ధర్మం ఏదో తెలుసుకొని దాని ప్రకారం ఆచరిస్తే ఉభయ లోకాలలో మానవుడు సుఖశాంతులతో విరాజిల్లగలడని మనవి చేసుకుంటున్నాను.

ఈ పుస్తకం వ్రాసే ఆలోచనను కలిగించిన శ్రీ కొండాబత్తిని గారికి నా కృతజ్ఞతలు. పాఠకులు ఇందులో ఏవైనా పొరపొచ్చాలు గమనిస్తే నా దృష్టికి తీసుకురావాలని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్న....

తేది : 4-4-1432 హిజ్రీ
క్రీ.శ. 10-03-2011
ఫోన్ : 9849313744

మీ సేవకుడు
**డా॥ ముహమ్మద్ ఉమరి**
మర్కజ్ ఇబ్నె హజర్ స్థాపకుడు & నిర్వాహకుడు

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను

## అల్లాహ్‌తో సమానుడు ఎవ్వడూ లేదు!

అయ్యా, ధన్యవాదములు. మీ రచన : (యేసు ప్రభువు అల్లాహ్‌తో సమానుడు) అందినది. చదివాను. నా సలహాలు, సవరణలు, తెలుపమని, ఇందుకు అర్హునిగా భావించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞత. నమ్మినవానికి మేలు చేయడము ధర్మము. కాబట్టి ఇస్లాం అమూల్య సాధనాలను మీకు తెలుపుటకు కృషి చేయుచున్నాను. మానవుల సృష్టికర్త అందరికి ఇస్లామే ఇహలోక పరలోకములలో శ్రేయస్కర మార్గమని తెలిపాడు.

ఇస్లాం మతము చిట్టచివరి మతము. ఇదియే ఇప్పుడు అందరికీ ఉపయోగకర మతమని దివ్య గ్రంథాలు ప్రకటించుచున్నాయి. అన్నిమతాల వారికి చివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం గారే ప్రవక్త అని ఇస్లాం ప్రకటించినది. మరే ప్రవక్త ఇక రాదని, అన్ని మతాల వారు తమ మతానికి స్వస్తి చెప్పి ఆ మహానుభావుని మతాన్నే స్వీకరించమని, ఇక ఎవరి మతము అంగీకరించరాదని ఆకాశ గ్రంథము ఖురానె షరీఫ్ మానవులందరికి మరీ మరీ హెచ్చరించినది.

إِنَّ الدِّيْنَ عِندَ اللهِ الإِسْلاَمُ (ال عمران . ١٩)

నిస్సందేహంగా, అల్లాహ్ మతము ఇస్లాం మాత్రమే.
(ఆలె ఇమ్రాన్: 19)

وَمَن يَبْتغ غَيْرَ الإسْلامَ دِيْناً فَلَن يُقْبَلَ مِنْهُ وَهُوَ فِىُ الآخِرَةِ مِنَ الْخَاسِرِيْنَ (ال عمران . ٨٥)

ఇస్లాం తప్ప వేరే మతాన్ని కోరువాని కార్యము ముమ్మాటికీ నెరవేరదు, మరియు వాడు పరలోకంలో నష్టపోవువారిలో ఒకడు.(ఆలె ఇమ్రాన్ : 85)



هُوَ الَّذِىْ أَرْسَلَ رَسُولَهُ بِالْهُدَى وَدِيْنِ الْحَقِّ لِيُظْهِرَهُ عَلَى الدِّيْنِ كُلِّهِ وَكَفَى بِاللّٰهِ شَهِيْداً (لفتح . ٢٨)

మతాలన్నిటిలోను స్థిరంగా ఉన్నది, కలకాలము ఉపయోగపడు మతం ఇస్లాం మాత్రమే, అన్నిటికన్నా అదే గొప్పది. (అల్ ఫత్‌హ్ : 28)

అల్లాహ్‌యే కదా, అన్ని మతాలపైన నెగ్గడానికి తన ప్రవక్త (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం)కు సత్య మతం, అనుగ్రహము కలిగిన మతాన్నిచ్చి పంపెను. బహు దైవారాధకులు ఇందుకు అయిష్టపడిననూ ఫరవాలేదు. హజరత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ప్రళయం వరకు సర్వ మానవాళికి ప్రవక్తగా నియమింపబడ్డారు.

قُلْ يا أيُّهَا النَّاسُ إِنِّى رَسُولُ اللهِ إِلَيْكُمْ جَمِيْعاً (الاعراف . ١٥٨)

ఓ ప్రవక్తా! నేను మీ అందరికీ ప్రవక్తనని చాటి చెప్పమని (సృష్టికర్త ఆదేశించాడు). (అల్ ఆరాఫ్ : 158)

నాకు ఐదు విశేషాలు ఇవ్వబడ్డాయి, ఇంకే ప్రవక్తకు పూర్వము ఇవ్వబడలేదు. నాకు ముందున్న ప్రవక్తలు ఒక వంశానికి ప్రత్యేకంగా నియమింపబడ్డారు, మరి నేను సర్వ మానవాళికీ ప్రవక్తగా నియమింపబడ్డాను.

పైన వ్రాయబడ్డ ఖురాను, హదీసుల సందేశముల ప్రకారం ఇస్లాం ముందున్న మతాలన్నింటికీ స్వస్తి చెప్పినది. ఈ సత్యాన్ని చాటిచెప్పు మరొక హదీసు హజరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్‌హు ద్వారా వివరించబడినది. చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం దగ్గర ఆయన ఆకాశ గ్రంథము తౌరాత్‌లోని ఒక భాగం (పుట) చూపించాడు. ఇందుకు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఆగ్రహించి ఇలా ఆజ్ఞాపించారు :

ఓ ఉమర్! ప్రస్తుతము మూసా (అలైహిస్సలాం) గారు సజీవంగా ఉంటే తప్పక నా మతాన్నే పాటించేవారు (ఆయన మతాన్ని విడనాడి నా విధేయతను స్వీకరించేవారు)!

ప్రవక్త ఈసా (అలైహిస్సలాం) గారు ఖియామత్ (ప్రళయం) దగ్గరపడినప్పుడు ప్రపంచానికి తిరిగి వచ్చి భూమ్మీద న్యాయాన్ని నెలకొల్పును, హజరత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి షరీఅత్ (రీతి)నే పరిపాలించును. అంటే ఆయన చిట్టచివరి ప్రవక్తయగు హజరత్ ముహమ్మద్ మతాన్నే పాటించి దాని ప్రకారం నడిచి నడిపించును.

పై ఆధారాలు, వివరాలు, సత్యాలు గమనించి ఇస్లాం మతం, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) చట్టాలు, రీతులనే పాటించాలి. దీన్ని గ్రహించిన మానవుడు మాత్రమే జయం పొందువాడు, దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకునేవానిలా పరిగణించబడును.

అల్లాహ్ (తఆలా) ఏకైక దైవము, సృష్టికర్త, అధిపతి, ఆలన పాలనచేసేవాడు, ఇలవేల్పు, బలశాలి, ఎనలేని శక్తి కలిగిన దేవుడు, ఈ లక్షణాలు వేరెవరికీ లేవు, ఆయనకు నిదురకాదుకదా, కునుకూ రాదు, ఆయనకు భార్యపిల్లలు లేరు. ఈ గొప్పతనం మరెవరికి ఉన్నాయని, వారిని అల్లాహ్‌తో సమానంగా పరిగణిద్దాం. సమానత్వాన్ని కల్పిగలం? కాబట్టి అల్లాహ్‌కు ఎవరు సమానులు కానేకారు. ముమ్మాటికీ ఇది అసంభవం.

ఈ సత్యాన్ని దృఢపరచు ఈ వాక్యాలు, ఖురాన్, హదీసుల ద్వారా తెలుస్తున్నాయి.

الَّـذِىْ جَـعَلَ لَكُمُ الْأَرْضَ فِرَاشاً وَالسَّمَاء بِنَاء وَأَنزَلَ مِنَ السَّمَاءِ
مَاءً فَأَخْرَجَ بِهِ مِنَ الثَّمَرَاتِ رِزْقاً لَّكُمْ فَلاَ تَجْعَلُواْ لِلّه أنداداً وأنْتُمْ

ఓ మానవులారా! మీరందరూ మీ సృష్టికర్తనే ఆరాధించండి, ఆయనే



మిమ్మల్ని, మరి మీ పూర్వీకులను పుట్టించాడు. ఆకాశము నుండి వర్షము కురిపించి, దానిద్వారా పండ్లు (అన్ని రకాలైన భండారాలు) ఆహారంగా పండించాడు. (ఇన్నిచేసిన) దైవానికి మరెవ్వరికీ సమానంగా నిలబెట్టకండి. ఇది మీరు గ్రహించెదరు! (అల్ బఖర : 22)

فَاعْبُدْهُ وَاصْطَبِرْ لِعِبَادَتِهِ هَلْ تَعْلَمُ لَهُ سَمِيّاً (مريم ـ ٦٥)

అల్లాహ్‌నే ఆరాధించండి, ఆయన విధేయతలోనే కొనసాగండి, అతనికి సమానులెవ్వరు? (మర్యమ్ : 65)

وَقُلِ الْحَمْدُ لِلّهِ الَّذِىْ لَمْ يَتَّخِذْ وَلَداً وَلَم يَكُن لَّهُ شرِيْكٌ فِىْ الْمُلْكِ (اسراء . ١١١)

అన్నివిధాల పొగడ్తలు అల్లాహ్‌కు మాత్రమే, ఆయనకు సంతానమూ లేదు, ప్రపంచ (పరిపాలన)లో ఆయనకు భాగస్వాములు లేరు! (అల్ ఇస్రా : 111)

وَلَمْ يَتَّخِذْ وَلَداً وَلَمْ يَكُن لَّهُ شَرِيْكٌ فِىْ الْمُلْكِ (الفرقان . ٢)

అల్లాహ్‌కు సంతానము లేదు. ప్రపంచ పరిపాలనలో ఆయనకు భాగస్వామి ఎవ్వడూ లేదు. (అల్ ఫుర్ఖాన్ : 2)

قُلْ هُو اللّهُ أحَدٌ اللّهُ الصَّمَدُ لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ وَلَمْ يَكُن لَّهُ كُفُواً أَحَدٌ (سورة الاخلاص، ١. ٤)

ఓ ముహమ్మద్ ప్రవక్త! అల్లాహ్ (దేవుడు) ఒక్కడే అని చెప్పేయండి. ఆయనకు ఎవ్వరితోను ఎలాంటి అక్కరా లేనేలేదు. సంతానము లేదు, ఆయన ఎవరి సంతానం కాదు, ఆయనకు సాటి లేరు, ఎవ్వరూ ఆయనతో సమానులు కారు! (అల్ ఇఖ్లాస్)

وَمِنَ النَّاسِ مَن يَتَّخِذُ مِن دُونِ اللّهِ أَندَاداً يُحِبُّونَهُمْ كَحُبِّ اللّهِ (البقره،١٦٥)

ప్రజలలో కొందరు అల్లాహ్‌కు సాటి కల్పించెదరు. మరి వారిని అల్లాహ్‌తో సమానంగా ప్రేమించెదరు, (ఆరాధింతురు). (అల్ బఖర : 165)

وَجَعَلُوا لِلَّهِ أَندَادًا لِّيُضِلُّوا عَن سَبِيلِهِ (ابراهيم، ٣٠)

ప్రజలకు అల్లాహ్ బాట నుంచి తప్పించాలని ఆయనకు సాటి కల్పించిరి! ( ఇబ్రాహీం : 30 )

وَإِذَا مَسَّ الْإِنسَانَ ضُرٌّ دَعَا رَبَّهُ مُنِيبًا إِلَيْهِ ثُمَّ إِذَا خَوَّلَهُ نِعْمَةً مِّنْهُ نَسِيَ مَا كَانَ يَدْعُو إِلَيْهِ مِن قَبْلُ وَجَعَلَ لِلَّهِ أَندَادًا لِّيُضِلَّ عَن سَبِيلِهِ قُلْ تَمَتَّعْ بِكُفْرِكَ قَلِيلًا إِنَّكَ مِنْ أَصْحَابِ النَّارِ (زمر ـ ٨)

మానవునికి ఆపద కలిగినప్పుడు తన సృష్టికర్తనే వేడుకుంటాడు. ఆపద తొలగి, సిరిసంపదలు కలిగినపుడు ముందు పరిస్థితిని మరచి ఇతరులను అల్లాహ్‌కు సమానులుగా కల్పించి ప్రజలను ఆయన దారి నుంచి దూరం చేయుటకు పూనుకొనును. (అజ్ జుమర్ : 8)

(ఇంత విశాలమైన) భూమిని రెండు రోజులలో సృష్టించిన మహానుభావున్ని ధిక్కరించి మరియు (ఎందులకు కొరగాని వారిని) సమానంగా భావింతురా?!

إِذْ تَأْمُرُونَنَا أَن نَّكْفُرَ بِاللَّهِ وَنَجْعَلَ لَهُ أَندَادًا (سباء، ٣٣)

అల్లాహ్ (ప్రభువు)ను తిరస్కరించి ఆయనకు సాటి కల్పించమని మాకు మీరు ఆజ్ఞాపింతురా? (సబా : 33)

ఇవి, ఇంకా ఇలాంటి దైవవాఖ్యానాలు చాలా కలవు, తరువాత ఇందుకు సంబంధించిన కొన్ని ప్రవక్త గారి ప్రవచనములు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. అందులో కొన్ని ఇక్కడ వ్రాయబడుతున్నాయి :

(1) దృఢమైన హదీసుల ద్వారా బహు దైవారాధన, అల్లాహ్‌కు సాటి కల్పించడము పాపాలలో అతి పెద్దది. ఘోరపాపము, మన్నింపరానిది అని బుఖారీ, ముస్లింలాంటి మహాగ్రంథాలు చాటిచెపుతున్నాయి.

(2) బుఖారి, ముస్లిం షరీఫ్ వగైరాలలో ప్రకటించబడ్డ హదీసు సారాంశము. అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ రజియల్లాహు అన్‌హు గారు



తెలిపినది ఏమిటంటే దైవ విశ్వాసాన్ని స్మరించి, విశ్వాసానికి ఎలాంటి లోటు (అవాంఛనీయం, దౌర్జన్యము) తలపెట్టకుండా భద్రంగా కాపాడిన వారికి ప్రపంచ జీవితములో శాంతి భద్రతలు, పరలోక జీవితంలో దైవానుగ్రహము కలుగును.

الَّذِينَ آمَنُوا وَلَمْ يَلْبِسُوا إِيمَانَهُم بِظُلْمٍ أُولَٰئِكَ لَهُمُ الْأَمْنُ وَهُم مُّهْتَدُونَ (انعام: ٨٢)

నిస్సందేహంగా విశ్వాసులు తమ విశ్వాసాన్ని ఏ పాపానికీ గురికాకుండా కాపాడినవారికి ప్రపంచంలో రక్షణ, ప్రశాంతత కలుగును ఇంకా పరలోకంలో వారికి దైవానుగ్రహము లభించును. (అల్ అన్ ఆమ్: 82)

ఇది గ్రహించిన ప్రవక్తగారి అనుచరులు మాలో దౌర్జన్యానికి పాలుపడని వారెవరున్నారని ఆ మహానుభావుని సన్నిధిలో సందేహం వెలిబుచ్చగా వెంటనే అల్లాహ్ (తఆలా) ఈ సందేశాన్ని అవతరింపజేసాడు.

إِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ (لقمان: ١٢)

నిస్సందేహంగా బహుదైవారాధన ఘోర పాపం. (లుఖ్మాన్ : 13)

అంటే బహు దైవారాధన ఘోరపాపం, భరించతగని దౌర్జన్యం. కావున అల్లాహ్‌తో ఎవరినైనా సమానత్వం ఏర్పర్చడం విశ్వాస భంగము, దైవ ఆగ్రహానికి మూలకారణము. ఇది ముమ్మాటికీ తగదు. దీని ప్రాముఖ్యతను గమనించండి. ఇది చేయడము అతిఘోర పాపమని హజరత్ లుఖ్మాన్ అలైహిస్సలాం గారు తన సుపుత్రునికి : నాయనా! ఈ పాపం తప్ప మరే పాపమైనా, భూమ్యాకాశాల నిండినన్ని పాపాలు చేసినను అల్లాహ్ తలిస్తే క్షమించును. కాని బహుదైవారాధనకు లోనుకాకు, అది అతి పెద్ద దౌర్జన్యము, అన్నింటికంటే పెద్ద పాపం.

و عن ابن مسعود رضی الله عنه ان رسول الله صلی الله علیه وسلم قال: من مات وهو یدعو من دون الله ندا، دخل النار (رواه البخاری و مسلم)

4. ఇబ్నె మసూద్ (రజియల్లాహు అన్‌హు) గారు వివరించినది. రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఇలా తెలిపిరి: అల్లాహ్‌కు సాటి కల్పించి మరణించిన వ్యక్తి నరకంలో ప్రవేశించును.

و عن ابن مسعود رضی الله عنه قال قال رجل
: یا رسول الله ! أی الذنب أعظم عند الله
قال: أن تدعو الله ندا وهو خلقك؟! .. الحدیث (متفق علیه)

5. హజరత్ ఇబ్నె మసూద్ గారు (ఇందుకు సంబంధించిన) ఒక హదీసు ద్వారా ఇలా తెలిపెను : ఒకరు ప్రవక్తగారి సన్నిధికొచ్చి, మహానుభావా! అన్నింటికంటే పెద్ద పాపము, అతి ఘోరమైన తప్పు ఏది? నీ సృష్టికర్తకు సాటికల్పించడం న్యాయమా? ఇది తగునా? ఇది గమనార్హము. ఈ సత్యాన్ని తెలుసుకొని మేలుకున్నవాడు సౌభాగ్యవంతుడు. లేకుంటే ఎవరు చేసిన ఖర్మ వారనుభవించక తప్పదు! కాబట్టి దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకొన్నవాడు బుద్ధిమంతుడు, మేలుకొనువాడు.

అయ్యా! ఒక మానవుణ్ని దైవానికి సమానంగా పోల్చడం ఎంత నష్టమైన వ్యాపారము. ఎలాంటి భరించరాని నష్టము. మరి ఈ సత్యము తేల్చేది సమాధిలో కదా? అక్కడ తెలిసి చేసేదేముంది? తిరిగి రాలేము, ఇక ఇలాంటి బహుదైవారాధనను మన్నించబోనని అల్లాహ్ మరీ మరీ తెలిపాడు.

"యేసు ప్రభువు అల్లాహ్‌కు సమానుడు" వ్రాయబడ్డ పుస్తకం 5వ పుటలో యేసుగారు మానవుడు కాడని స్పష్టంగా వ్రాయబడ్డది. ఈ



విషయాన్ని ఖండించుచూ నేను మానవుణ్నే అన్నది యేసు ప్రవక్తగారి నోటి వాక్యాలు ఖురాను షరీఫ్‌లో ఇలా తెలిపినది.

ఈసా ప్రవక్త గారు ఔను, నేను అల్లాహ్ (తఆలా) విధేయున్ని, నన్ను ఆయన ప్రవక్తగా నియమించి ఆకాశ గ్రంధాన్ని (బైబిల్‌ను ఆధారంగా) ప్రసాదించెనని తెలిపెను. (మర్యమ్ : 30)

ఈసా (యేసు) అలైహిస్సలాం గారి జీవిత సత్యాలు వివరించి, వాటిని విశ్వసించువాని ఫలితము సౌభాగ్యం గురించి ఈ హదీసును ఆలకించండి.

عن عبادة بن الصامت : رضی الله عنه قال قال رسول الله صلی الله علیه وسلم من شهد لا اله الله الا الله وحده لا شریك له و أن محمد عبده و سوله . و أن عیسی عبد الله و رسوله و كلمته ألقاها الی مریم و روح منه و الجنة حق . والنار حق . أدخله الله الجنة علی ما كان من العمل (رواه البخاری و مسلم)

హజరత్ ఉబాదా బిన్ సామిత్ (రజిఅల్లాహు అన్‌హు) గారు దివ్య ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి ద్వారా తెలిపినది.

అల్లాహ్ తప్ప మరెవరూ ఆరాధనకు అర్హుడు, దేవుడు కాడు ఆయన ఒక్కడే సర్వలోకాల అధికారి, సృష్టికర్త, ఇందులో ఆయనకు సాటి, భాగస్వామి లేరు. హజరత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ విధేయుడు, ప్రవక్త. ఈసా (యేసు) గారు కూడా అల్లాహ్ విధేయుడు, ప్రవక్త. ఆయన అల్లహ్ తరఫున మరియం (మేరి అలైహిస్సలాం)కు పంపిన ఊపిరి. ఆయన ఆజ్ఞ ప్రకారం ఆ తల్లి ద్వారా పుట్టిన బిడ్డ (మాత్రమే). మరియు స్వర్గము, నరకములు నిజము (అవి ఇప్పుడు కలిగివున్నాయి) అని అంగీకరించి విశ్వసించితే స్వర్గమే వాని ఫలితం, మిగతా ఏ పనిచేసినను చింతలేదు. స్వర్గం 8 ద్వారాలు, ఆ మనిషి కొరకు తెరువబడతాయని ప్రవక్త గారు తెలిపారు. ఇది బుఖారి, ముస్లిం హదీసు గ్రంథాలలోనిది.

إِنما الْمَسِيحُ عِيسَى ابْنُ مَرْيَمَ رَسُولُ اللهِ وَكَلِمَتُهُ أَلْقَاهَا إِلَى مَرْيَمَ (النساء، ١٧١)

ఈసా (యేసు) అలైహిస్సలాం గారు, ఒక మానవుడు. కాని దైవప్రవక్త, దేవుడు కాడు. అల్లాహ్ (తఆలా)కు సమానుడు కానే కాడు. ఖురానులోని ఈ దైవ వాక్యము గమనించండి.

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُوا إِنَّ اللهَ هُوَ الْمَسِيحُ ابْنُ مَرْيَمَ وَقَالَ الْمَسِيحُ يَا بَنِى إِسْرَائِيلَ اعْبُدُوا اللهَ رَبِّى وَرَبَّكُمْ إِنَّهُ مَن يُشْرِكْ بِاللهِ فَقَدْ حَرَّمَ اللهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَأْوَاهُ النَّارُ وَمَا لِلظَّالِمِينَ مِنْ أَنصَارٍ (المائده، ٧٢)

ఈసా మసీహ్ మరియం కుమారుడు, అల్లాహ్ (తఆలా) ప్రవక్త, మరియం (అలైహిస్సలాం) గారి సంతానం, దైవనిర్ణయం. ఈసా గారిని అల్లాహ్‌అని, దేవుడు అని ఎంచువారు మార్గభ్రష్టులని ఖురాను ద్వారా తెలుపబడింది. (అల్ మాయిదహ్ : 71, 72)

పాఠకులారా! ఆయన ఒక మానవుడని, దేవుడు కానేకాడని, సమానుడయ్యే అర్హత ఆయనకే కాదు, వేరెవ్వరికీ లేదని దృఢంగా తెలుస్తుంది. ఇక దీనికి వ్యతిరేక నమ్మకాలుంచుకోవడం తగునా? ఇది న్యాయమా? దీని ఫలితాన్ని ఆలోచించామా? అల్లాహ్‌కు సమానత్వం సమకూర్చడం ఆరాధనలో భాగాలు చేయడం ఊహించలేనంత తప్పు. మన్నించరానిది, సహించరానిది. దీనికి కఠిన శిక్ష. ఇలాంటి పని చేయువాడు బహుదైవారాధకుడు, నరకమే అతని స్వగృహం. శాశ్వత విశ్రాంతి గృహం అని తెలుస్తున్నది!!!

సోదరులు మేలుకోవాలి. సత్యాన్ని ఆలకించి తన శ్రేయస్సును కోరాలి, అల్లాహ్ (తఆలా)నే అందరికీ దిక్కు, ఇలవేల్పు, ఈ సత్యాన్ని గమనించి అతన్నే విశ్వసించాలి.



అల్లాహ్ భార్యా పిల్లలు, సంతానం, వంశము లేని మహనీయుడు, అతను ఎవరి పుత్రుడూ కాడు, అతనికి పుత్రుడు లేడు. పుత్ర సంతానం పోల్చినవారు బహుదైవారాధకులు (ముష్రిక్‌లు) అని ఎలాంటి మార్పులు చేర్పులకు లోనుకాని చివరి దైవగ్రంథం ఖుర్‌ఆన్‌లో తెలుపబడింది.

وَقالت الْيَهُودُ عُزَيْرٌ ابْنُ اللهِ وَقَالَتْ النَّصَارَى الْمَسِيحُ ابْنُ اللهِ ذَلِكَ قَوْلُهُم بِأَفْوَاهِهِمْ يُضَاهِؤُونَ قَوْلَ الَّذِينَ كَفَرُوا مِن قَبْلُ قَاتَلَهُمُ اللهُ أَنَّى يُؤْفَكُونَ(اتوبه . ٣٠)

యూదులు ఉజైర్ ప్రవక్త గారిని అల్లాహ్ కొడుకు అన్నారు. (తౌబా: 30)

క్రైస్తవులు యేసు మసీహ్‌ను అల్లాహ్ పుత్రుడు అన్నారు.

وَجعلوا الْمَلَائِكَةَ الَّذِينَ هُمْ عِبَادُ الرَّحْمَنِ إِنَاثاً أَشَهِدُوا خَلْقَهُمْ سَتُكْتَبُ شَهَادَتُهُمْ وَيُسْأَلُونَ (الزخرف. ١٩)

బహుదైవారాధకులు (మక్కా నివాసులు) దైవ విధేయులైన దూతలను అల్లాహ్ కుమార్తెలుగా చేసిరి. (అజ్ జుఖ్‌రుఫ్ : 19)

ఈ ప్రకారంగా వీరందరూ బహుదైవారాధకులు, అసంఖ్యాక ప్రజలు ఈ మూడు తెగలు. వీరు మైమరచి వారిని మరియు ధర్మపెద్దలు, పండితులు, గురువులను సృష్టికర్త మాదిరి ప్రాముఖ్యతను చేకూర్చారు. వారు అల్లాహ్ చేయమన్నది తిరుగులేకుండా చేసిరి. వద్దన్నదాన్ని వదులుకోవడం లాంటిది కూడా బహుదైవారాధన, దాన్ని అల్లాహ్ ఇలా తెలిపాడు :

వారు నిజదేవుణ్ని వదలి తమ ధర్మవేత్తలు, సాధువులను దేవుళ్ళుగా, ప్రభువులుగా చేసుకున్నారు. అలాగే మర్యం కుమారుడు మసీహ్‌ని కూడా.

కాని ఏకైక దేవుడ్ని తప్ప మరెవరినీ ఆరాధించకూడదని వారికి ఆజ్ఞ ఇవ్వబడింది. (తౌబా : 31)

యూద, క్రైస్తవులపై అల్లాహ్ (తఆలా) ఆగ్రహించెను, వారు తమ మత గురువులను ఆయన్ను విడిచి ప్రభువుగా చేసుకున్నారు.

ఈ విషయం విన్న ఒక యూద విద్వాంసుడు అదీ బిన్ హాతిం గారు హజరత్ ప్రవక్త గారిని ప్రశ్నించారు.

ఓ మహానుభావా! మేము వారిని దేవునిగా ఎంచలేదు కదా? అప్పుడు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఇలా సమాధానమిచ్చారు. హలాల్, హరాం వగైరా విషయాలు పాటించటంలో వారి ఆజ్ఞ ముందు శిరసావహించారా? లేదా? అదియే దీని అర్థము.

సోదరులారా! ఈ విషయాలను గమనించి, మొండితనాన్ని విడిచి నిండు హృదయంతో ఆలోచించి సృష్టికర్త అల్లాహ్‌ను అనుగ్రహించమని కోరాలి. అన్యాయము చేయరాదు. అర్హతలు భావించి ఎవరికి కల్పించే స్థాయిని వారికి కల్పించాలి. అవకతవకలకు లోనుకాకూడదు. మానవుడు ముమ్మాటికీ దేవుడు కాలేడు. దైవ లీలకు నోచుకునే సౌభాగ్యవంతుడు తన శక్తిని ఆలకించి తప్పటడుగులకు లోనుకాని వాడు. హజరత్ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఒక అమూల్యమైన నీతిని మనకు తెలిపారు. దాన్ని పాటించడం సమంజసము.

తన అర్హత, శక్తిని తెలుసుకున్న వ్యక్తికి అల్లాహ్ కరుణ, లీల కలుగుగాక! మానవుడు చేతులారా చేసినది, కట్టించిన సమాధులను దేవునిగా భావించి ఆయనకు సమానంగా చేయడము, వాటికి మనమే తీర్చిదిద్ది అలంకరించి, సమర్పించడము అల్లాహ్ (తఆలా)తో ఏకం చేయడంలో ఏ ఘనత ఉన్నదో ఆలకించాలి.

మీలో ఏ ఘనత ఉన్ననూ ఆలకించాలి. ఎందుకంటే దేవుడు సర్వ అధికారాలు, శక్తులు కలగి ఉన్నాడు. దుష్టశక్తులను అణిచేవాడు, ప్రపంచ



పరిపాలకుడు దేవుడు. ఆయన ఒక్కడే. ఇద్దరూ కారు, అనేకమందీ కారు. అసంఖ్యాక శక్తులు కావు. ఒకవేళ ప్రపంచాన్ని ఏలే శక్తులు అనేకమైతే ప్రపంచం ఇంత ప్రశాంతంగా ముందుకు సాగదు. అల్లకల్లోలాలు చెలరేగేవి. ఒక ఇంట్లో ఇద్దరు, కర్మాగారానికి ఇద్దరు అధికారులు, ఒక రాజ్యానికి ఇద్దరు రాజులు భరించరాని విషయం. అలాగే ఇద్దరు లేక అనేకమంది దేవుళ్ళుంటే ప్రపంచం కూలిపోయేది. ఒకడు ఇవ్వాలని, మరొకడు ఇవ్వకూడదని, ఒకడు పుట్టించాలని, మరణాన్ని చేకూర్చాలని మరొకడు ఇది జరుగరాదని ఇద్దరికి యుద్ధం జరిగేది. ఈ సత్యాన్ని అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఇలా తెలిపారు.

لَوْ كَانَ فِيهِمَا آلِهَةٌ إِلَّا اللَّهُ لَفَسَدَتَا فَسُبْحَانَ اللَّهِ رَبِّ الْعَرْشِ عَمَّا يَصِفُونَ (النبياء. ٢٢)

భూమ్యాకాశాలలో ఇద్దరు దేవుళ్లుంటే అవి సర్వనాశనమయ్యేవి. లోకము ముందుకు సాగదు.

దీన్ని అరబ్బీ భాషలో "దలీలే తమాను" అని అంటారు. కాబట్టి దేవుడు, సృష్టికర్త ఒక్కడేనని రుజువైంది. అందుకు అల్లాహ్‌నే ఆరాధించుము, ఆయన తప్ప మీకు మరే దేవుడు లేడు. అతడే ప్రవక్తలను లోకానికి పంపినది, వారికి దివ్య గ్రంథాలను ప్రసాదించాడు. ఆయన విధేయతనే పాటించమన్నాడు. ఇది తప్ప మరే ధర్మమూ లేదు.

దివ్య ఖుర్ఆన్‌లో ఇలా తెలుపబడింది :

దేవుడు ప్రవక్త హజరత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లంకు ఇలా చెప్పాడు :

وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولاً أَنِ اعْبُدُوا اللَّهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ (النحل: ٣٦)

పూర్వం పంపిన ప్రతి ప్రవక్తలకు నేను దేవుణ్ని, మరెవ్వరూ లేరు కాబట్టి నన్నే (దేవునిగా భావించి) ఆరాధించమని సందేశం పంపారు.

దీన్నే తౌహీద్ (ఏకదైవారాధన) అనబడుతుంది. ఇదే ప్రవక్తలందరి సందేశం. ఈ ప్రకారంగా బ్రతికి, ఇతరులను దైవానికి సాటి కల్పించకుండా ఒక్క అల్లాహ్‌నే నమ్ముకునేవాడే ఇహపరలోకాలలో విజయం పొందుతాడు. అల్లాహుతఆలా మనందరి పాపాలను మన్నించి మంచి నడవడిక, సౌభాగ్యము కలిగించి స్వర్గనివాసులుగా చేయమని కోరుకొనుచున్నాను. నా ఈ మార్గదర్శకత్వ ప్రయత్నంలో ఏవైనా పొరపాటులు గ్రహించిన మన్నించమని పాఠకులతో విన్నవించుకొనుచున్నాను.

### ఇస్లామీయ తెలుగు సాహిత్యంలో డాక్టర్ ముహమ్మద్ అల్ ఉమరి అబూ అబ్దుల్లాహ్ గారి ఇతర సేవలు

1. ఇస్లాము మూలసూత్రములు
2. హజరత్ ప్రవక్త (స) గారి నమాజు విధానము
3. ఇస్లాం నుండి బహిష్కరించు విషయములు
4. ఖురాను హదీసుల ఆధారంగా హజ్, ఉమ్రా, జియారహ్ విధానము
5. మరణానంతర న్యాయ విచారణ
6. అల్లాహ్‌తో సమానుడు ఎవ్వడూ లేడు

## مرکز کے دیگر مطبوعات بزبان اردو وتلگو

۱۔ آبرو کی حفاظت

ترجمہ "حراسة الفضيلة" للعلامة الدکتور ربکر بن عبداللہ أبوزید رحمہ اللہ

۲۔ آپ کے بچے کا نام کیا ہوگا؟

"تسمية المولود" للعلامة الدکتور ربکر بن عبداللہ أبوزید رحمہ اللہ

۳۔ نماز جنازہ کے مختصر احکام درصالح الفوزان سلمہ اللہ

۴۔ روئے زمین پر......شرک اور اس کے اقسام

ترجمہ: "الجواب الکافی" لشیخ الاسلام الامام ابن قیم رحمہ اللہ

۵۔ بدعات سے گریز کیجئے۔

ترجمہ "التحذیر من البدع" الامام عبدالعزیز ابن باز رحمہ اللہ

۶۔ حج وعمرہ وزیارت: مسائل حج وعمرہ بزبان تلگو

للامام عبدالعزیز ابن باز رحمہ اللہ

۷۔ موت کے بعد کا حساب بزبان تلگو

"الأصول التی یسأل" الشیخ حمود اللاحم سلمہ اللہ

۸۔ برائی کی روک تھام کب اور کیسے؟!!

"درجات تغییر المنکر" للدکتور عبدالعزیز بن أحمد المسعود

۹۔ علم حدیث کی اہمیت وماہیت ڈاکٹر محمد العمری أبوعبداللہ